





నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

సోమవారం 04 ఆగస్టు 2025


## నేషనల్ హైవే పక్కన
# చెత్త కుప్పలు



- వర్షాకాలంలో రోగాల భయం
- అక్రమ నిర్మాణాల ముసుగులో నిబంధనలకు తూట్లు
- అధికారులు నిర్లక్ష్యంతో ప్రజల ఆరోగ్యం ప్రమాదంలో



**కొండాపూర్ మేజర్ న్యూస్**

జిల్లా కేంద్రానికి అతి సమీపంలో ఉన్న మల్కాపూర్ శివారు ప్రాంతంలో తలెత్తే సమస్యలతో సతమతమవుతోంది. నేషనల్ హైవే పక్కనున్న సర్వీస్ రోడ్డు పక్కనే చెత్తకుప్పలు రోజురోజుకు పెరుగుతున్నాయి. పక్కనే ఉన్న ఫంక్షన్ హాల్స్, హొటల్స్, వాణిజ్య సముదాయాల నుంచి వచ్చే వ్యర్థాలను సంచుల్లో నింపి రాత్రిళ్లు రోడ్డు పక్కన పడేస్తున్నారు. దీంతో గాలిలో దుర్వాసన, వర్షాకాలంలో దోమలు, ఈగల వల్ల డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధుల వచ్చే ప్రమాదం ఉంది జిల్లా కలెక్టర్ కార్యాలయం సైతం కూతవేటు దూరంలో ఉండడం గమనార్హం. నిత్యం ఈ మార్గంలోనే పర్యటించే అధికారులు కూడా పట్టించుకోవడం లేదన్నది స్థానికుల ఆరోపణ.

మిగతా 4 లో..

## సంగారెడ్డిలో ప్రభుత్వ భూములపై
# కబ్జా యత్నం

- పురపాలక శాఖలో నిర్మాణాల భాగోతం వెనుక సూత్రధారి ఎవరు..?
- కలెక్టర్‌కు తప్పుడు నివేదిక ఇచ్చిన మున్సిపల్ కమిషనర్ పై ఆరోపణలు



**సంగారెడ్డి, ఆగస్టు 3. మేజర్ న్యూస్.**

సంగారెడ్డి పట్టణంలోని సర్వే నం. 374లో ఉన్న విలువైన ప్రభుత్వ భూమిపై భారీ





మోసం తెరపైకి వచ్చింది. GO 59' ను

మిగతా 2 లో..

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి
# ఎన్ని కష్టాలు

- ఇసుక ధరలు, కూలీల కొరత..నిర్మాణాలు నత్తనడక
- ప్రతి దశలో ఖర్చులు పెరుగుతున్నాయి.







**మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పథకం లబ్ధిదారులకు నూతన ఆశలు కలిగించినా, వాస్తవ నిర్మాణంలో మాత్రం ఎన్నో సమస్యలు తలెత్తుతు

మిగతా 2 లో..

## బీఆర్ఎస్ చేయని అభివృద్ధి పనులను
# కాంగ్రెస్ చేసి చూపిస్తుంది

## మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి

**మర్కుక్ మేజర్ న్యూస్ :**

బి ఆర్ఎస్ ప్రభుత్వంలో చేయని అభివృద్ధి కార్యక్రమాలను కాంగ్రెస్ ప్రభుత్వంలోని చేసి చూపిస్తున్నామని మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. మర్కుక్ లో రేషన్ కార్డు పంపిణీ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలో రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించిన అనంతరం ఆయన మాట్లాడుతూ.. మహిళల కు ఫ్రీ బస్ సౌకర్యాన్ని కల్పించారమ్మన్నారు. ఇప్పటివరకు నాలుగు కోట్ల మంది ఫ్రీ బస్సును వినియోగించుకున్నామన్నారు. సన్న బియ్యం పథకం కింద 12 వేల కోట్ల ప్రభుత్వం అందిస్తుందని ఆయన తెలిపారు. విద్యారంగం కోసం నిధులు కేటాయించి




మిగతా 2 లో..

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఎన్ని కష్టాలు

(మొదటి పేజీ తరువాయి..)

న్నాయి. నిర్మాణ పనులు అనుకున్నంత వేగంగా సాగకపోవడానికి ధరల పెరుగుదల, కూలీల కొరత, విధానాల లోపాలు ప్రధాన కారణాలుగా మారుతున్నాయి.

-ప్రారంభంలో స్పష్టతలేకపోవడం.. నష్టానికి దారి ప్రభుత్వం తొలుత ఎలాంటి ఆంక్షలు లేకుండానే దరఖాస్తులు స్వీకరించడంతో అనేక లబ్ధిదారులు ముందుగానే ఇండ్ల నిర్మాణం ప్రారంభించారు. కానీ అనంతరం విడుదలైన నిబంధనల ప్రకారం మాత్రమే ఆర్థిక సాయం అందుతుందని వెల్లడించడంతో, ముందస్తుగా నిర్మాణం చేపట్టిన లబ్ధిదారుల అర్హతను రద్దు చేశారు. ఇదే కారణంగా అనేకమంది లక్షలు ఖర్చు పెట్టినా పథకం నుంచి తప్పించబడ్డారు.

*-భారీగా పెరిగిన నిర్మాణ సామగ్రి ధరలు*

ప్రస్తుతం మార్కెట్లో ఇసుక, సిమెంట్, స్టీల్, ఇటుక ధరలు గణనీయంగా పెరిగాయి. బేస్ మీట్ (అట్టడుగు నిర్మాణం) కోసం మాత్రమే మూడు నుంచి నాలుగు లక్షల రూపాయలు ఖర్చవుతున్నాయని లబ్ధిదారులు తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న మొదటి విడత లక్ష రూపాయలు పూర్తి ఖర్చును పోగొట్టడం లేదు.

*-కూలీల కొరత మేస్త్రీల చార్జీలు భారీగా*

అంతేకాకుండా గ్రామీణ ప్రాంతాల్లో కూలీల కొరత తారాస్థాయికి చేరింది. మేస్త్రీలు, కూలీలు తమ డిమాండ్లను పెంచడంతో లబ్ధిదారులు నిర్మాణాన్ని కొనసాగించలేని పరిస్థితి ఎదుర్కొం టున్నారు. ప్రతీ దశలో ఖర్చులు పెరుగు తున్నాయి.

*-ఉచిత ఇసుక ఇచ్చినా.. అందుబాటులో లేదు*

ప్రభుత్వం ఉచిత ఇసుకను అందిస్తామంటున్నా, క్షేత్రస్థాయిలో మాత్రం అందుబాటులోకి రాకపోవడం తీవ్ర అసంతృప్తికి కారణమవుతోంది. జిల్లాల్లోని ఎమ్మెల్యేలు, అధికారులు ఇటీవల జరిగిన సమీక్షా సమావేశాల్లో ఇదే విషయాన్ని స్పష్టం చేశారు.

-లబ్ధిదారుల విజ్ఞప్తి మళ్లీ పునఃపరిశీలన చేయాలి ఇప్పటికే అప్పులు చేసి నిర్మాణాలు - ప్రారంభించిన లబ్ధిదారులు, ఇంత తక్కువ బడ్జెట్లో ఇల్లు పూర్తిచేయడం సాధ్యం కాదంటున్నారు. అందుకే వారు ప్రభుత్వాన్ని కోరుతోంది. ఇందిరమ్మ హౌసి ంగ్ కోసం మంజూరైన మొత్తం రూ.5 లక్షలను రూ. 8 లక్షలకు పెంచాలి. ఇసుక, సిమెంట్ ధరలపై నియంత్రణ విధించాలి. కూలీల సమస్య పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలి అని కోరుతున్నారు.

*- ప్రభుత్వం స్పందించాల్సిన అవసరం*

ఇది తక్షణమే ప్రభుత్వం జోక్యం చేసుకొని పరి ష్కరించాల్సిన అంశం. పేదలకి ఆశల ఇల్లు అంది ంచాలనే లక్ష్యంతో ప్రారంభించిన ఇంది "మ్మ ఇండ్ల నిర్మాణం అర్థాంతరంగా ఆగిపోకుండా చూడటం ప్రభుత్వ బాధ్యత. నిర్మాణంలో ఉన్న ప్రతి లబ్ధిదారునికి అవసరమైన సహాయం అంది ంచి, పథకం విజయవంతంగా అమలయ్యేలా చూడాల్సిన అవసరం ఉంది.

## బీఆర్ఎస్ చేయని అభివృద్ధి పనులను

# కాంగ్రెస్ చేసి చూపిస్తుంది

(మొదటి పేజీ తరువాయి..)

విద్యకు పెద్దపీట వేస్తుందని బిఆర్ఎస్ ప్రభుత్వంలో అందించే పథకాలు కాంగ్రెస్ ప్రభుత్వంలోనే ప్రభుత్వ పథకాలే అందిస్తున్నామన్నారు. ఇప్పటివరకు 12,000 ఇండ్లు కేటాయించి మరో సంవత్సరంలో 12వేల ఇండ్లను పేద ప్రజలకు అందిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు బిస్మిట్ వరకు పూర్తి చేసి రెండు వేల మంది లక్ష రూపాయల చొప్పున తీసుకున్నారని వారు తెలిపారు. ప్రాజెక్టులను కమిషన్ల కోసం నిర్మించి పెద్ద ప్రాజెక్టుల పేరుతో జేబులో కాసులు కుమ్ముకున్నారన్నారు. ప్రభుత్వం వచ్చిన తర్వాత ఒక్కొక్కటిగా అన్ని నెరవేరుస్తున్నామని ఇలాంటి కార్యక్రమాలు కాంగ్రెస్ ప్రభుత్వమే చేపడుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, ఎస్సీ ఎస్టీ చైర్మన్ బక్కి వెంకయ్య, కలెక్టర్ హైమావతి, మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ మోహన్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ప్రభాకర్ గుప్తా, డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి, డిసిసి అధ్యక్షులు నర్సారెడ్డి, ఆర్డీవో చంద్రకళ, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మల్లేష్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ర్యాకం యాదగిరి, నర్సింలు, మండల అధ్యక్షులు శ్రీనివాస్, తాండ కనకయ్య, కడపల నరసింహారెడ్డి, మర్కుక్ మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సంగారెడ్డిలో ప్రభుత్వ భూములపై

# కబ్జా యత్నం

(మొదటి పేజీ తరువాయి..)

ముసుగుగా చేసుకుని, ఖాళీ భూమిలో ఇండ్లు ఉన్నట్టు తప్పుడు ఆస్తి పన్ను రసీదులు, బుక్కులతో అక్రమంగా ఇంటి నెంబర్లు పొందారని సామాజిక కార్యకర్తలు ఆరోపిస్తున్నారు. ఈ అక్రమ కర్మలను ధృవీకరించకుండా మున్సిపల్ కమిషనర్ జిల్లా కలెక్టర్‌కు తప్పుడు నివేదిక సమర్పించినట్టు ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి.

*బ్రీఫ్ రిపోర్టుతో తప్పుదోవ:*

జూలై 1, 2025న LR. No: G%2/0611/2025 ద్వారా జిల్లా కలెక్టర్‌కు సమర్పించిన నివేదిక పూర్తిగా తాత్కాలికంగా తయారైనదని, క్షేత్రస్థాయి పరిశీలన లేకుండా, పేపర్ బేస్ ఆధారాలతో తయారు చేసిన నివేదిక మాత్రమేనని ఫిర్యాదు దారులు స్పష్టం చేశారు. వాస్తవికతను అధ్యయనం చేయకుండా ఇచ్చిన ఈ నివేదిక ఆక్రమణదారులకు అనుకూలంగా ఉందని వారు పేర్కొన్నారు.

*శ్రీధర్ వ్యాఖ్యలు:*

ఈ అంశంపై స్పందించిన సామాజిక కార్యకర్త ఎం. శ్రీధర్ మాట్లాడుతూ,"సర్వే నం. 374లో ఎలాంటి నిర్మాణాలు లేనప్పటికీ, ఫేక్ పన్ను రశీదులు సృష్టించి క్రమబద్ధీకరణ పేరుతో ప్రభుత్వ భూమిని కొంతమంది ఆక్రమిస్తున్నారు. దీనిపై సమగ్ర విచారణ జరిపించకుండా మున్సిపల్ కమిషనర్ ఇచ్చిన నివేదిక పూర్తిగా వంచనాత్మకమైనది."అదనపు కలెక్టర్ లేదా జిల్లా రెవిన్యూ అధికారి చేత క్షేత్రస్థాయిలో విచారణ జరిపించి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, అక్రమంగా పొందిన ఇంటి నెంబర్లు రద్దు చేయాలని, ప్రభుత్వ భూమిని తిరిగి స్వాధీనం చేసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.



# మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలి

## ఎస్సై చైతన్య కిరణ్



**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**

మత్తు పదార్థాలకు యువత మరియు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని రాయికోడ్ ఎస్సై చైతన్య కిరణ్ సూచించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మత్తు పదార్థాలకు చెడు వ్యసనాలకు అలవాటు పడి యువకులు వారి యొక్క అమూల్యమైన భవిష్యత్తును బంగారు లాంటి జీవితాన్ని నాశనం చేసుకోవద్దని సూచించారు అందుకని మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని తెలిపారు మత్తు పదార్థాలకు డ్రగ్స్ గంజాయి మత్తు పదార్థాలు అమ్మిన వ్యక్తిలు పట్టుబడుతే చట్టరీత్య చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు

## ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులకు భూమి పూజ....



**మద్దూర్/మేజర్ న్యూస్...**

మండలంలోని జాలపల్లి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులకు ఆదివారం లబ్ధిదారులు భూమి పూజ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి జనగామ జిల్లా యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ చెట్కూరి కమలాకర్ యాదవ్ హాజరై కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేదల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.గ్రామ గ్రామాన అర్హులైన నిరుపేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసిందని అన్నారు. అర్హులైన నిరుపేదలకు ఇండ్లు మంజూరు కు కృషిచేసిన జనగామ డిసిసి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే కుమార్ ప్రతాప్ రెడ్డి, భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, స్థానిక మాజీ జెడ్పిటిసి సభ్యులు గిరి కొండల్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సాగర్ గౌడ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, గ్రామ శాఖ మాజీ అధ్యక్షులు, గ్రామస్తులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీలకతీతంగా అర్హులైన పేదలందరికీ

## ప్రభుత్వ పథకాలు : తాజా మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్

నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : పార్టీలకతీతంగా అర్హులైన పేదలందరికీ ప్రభుత్వ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అందజేస్తుందని మున్సిపల్ తాజా మాజీ వైస్ చైర్మన్ దారం శంకర్ అన్నారు ఆదివారం మంగళపేటలోని రెండు మూడో వార్డులలో నూతనంగా దరఖాస్తు రేషన్ కార్డు లబ్ధిదారులకు వాటికి సంబంధించిన ఉత్తర్వు ధ్రువపత్రాలను పత్రాలను ఇంటింటికి తిరిగి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి నారాయణ ఖేడ్ అభివృ అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తున్నారన్నారు. గత ప్రభుత్వం పది సంవత్సరాలు అధికారంలో ఉన్న రేషన్ కార్డుల గురించి పట్టించుకోలేదన్నారు. కానీ తమ ప్రభుత్వం పేదలను దృష్టిలో పెట్టుకొని సన్న బియ్యం పథకాన్ని, ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అర్హులందరికీ రేషన్ కార్డులను పార్టీలకతీతంగా అందజేస్తుందన్నారు. ఈ సందర్భంగా ఆయా వార్డులలో ఆయన తిరిగి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నర్సింలు, ఉప్పరి రాములు, మహేష్, చాకలి వీరేశం, ఏక్ నాథ్, రవి తదితరులు పాల్గొన్నారు.



# దేవాలయ పునర్ నిర్మాణానికి 50 లక్షలు మంజూరు

### -త్వరలో మంత్రుల చేతుల మీదుగా పనులు ప్రారంభం

### - రాష్ట్ర రీజనల్ ట్రాన్స్ పోర్ట్ అథారిటీ మెంబర్, కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు లక్కరసు సూర్య వర్మ



సిద్దిపేట రూరల్,మేజర్ న్యూస్: రూరల్ మండలం రావురుకుల గ్రామంలోని పాత వెంకటేశ్వర స్వామి దేవాలయం పునర్నిర్మాణ పనులకు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ 50 లక్షల రూపాయలను మంజూరు చేసినట్లు స్టేట్ రీజనల్ ట్రాన్స్ పోర్ట్ అథారిటీ మెంబర్, కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు లక్కరసు సూర్య వర్మ తెలిపారు. ఆదివారం రావురూకుల గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నో ఏండ్లుగా దేవాలయ పనుల కోసం గ్రామస్తులు గత ప్రభుత్వానికి విన్నవించుకున్న ఆ ప్రభుత్వం నిధులు మంజూరు చేయలేదని, తమ ప్రభుత్వం ఏర్పడిన కొద్ది కాలంలోనే దేవాలయ నిర్మాణ పనులకు 50 లక్షలు మంజూరు చేయించినట్లు తెలిపారు. 10 ,15 రోజుల్లో రాష్ట్ర మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్లతో పాటు జిల్లా ఇన్చార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి చేతుల మీదుగా ఆలయ పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. పదేండ్ల బిఆర్ఎస్ పాలనలో రావు రూకుల గ్రామం అభివృద్ధికి నోచుకోలేదని, కనీసం గ్రామానికి బస్సు సౌకర్యం కూడా కల్పించలేకపోయారని విమర్శించారు. తాను తమ ప్రభుత్వం ఏర్పడిన కొద్ది రోజుల్లోనే రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకువెళ్లి బస్సు సౌకర్యమును కల్పించడం తో పాటు, తమ సొంత భూమిలో అంగన్వాడీ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మండలానికి దిక్సూచిలా ఉండేలా గ్రామంలో లైబ్రరీని కూడా ఏర్పాటు చేయనున్నామని పది రోజుల్లో ఆ పనులు మొదలు పెడతామని అన్నారు. గ్రామంలో ఇప్పటికే 34 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయించామని రేషన్ కార్డులు లేని వారందరికీ నూతన రేషన్ కార్డులు ఇప్పించామని, 410 మందికి మూడు కోట్ల 44 లక్షల రూపాయల రైతు రుణమాఫీ చేశామని వివరించారు.

ఈ కార్యక్రమంలో బుస్సాపూర్ మాజీ సర్పంచ్ సదాశివ రెడ్డి, నాయకులు పరుశురాములు, సాయిరాం, బోల్గం శ్రీనివాస్, గొట్టం నారాయణరెడ్డి, అశోక్, నీరటి రాము, కొమ్మురాజు, బోడ సురేష్, బైండ్ల విష్ణు, బోల్గం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.


# పాత స్టాక్ మందులు ఎక్కువ రేటుకు అమ్మిన ఫర్టీ లైజర్స్ యజమానుల పై కఠిన చర్యలు తీసుకుంటాము

### : తప్పు చేసిన యజమానులకు మోమో జారీ చేసిన వ్యవసాయ శాఖ ఏడి రమాదేవి ఏవో చైతన్య

పుల్కల్ మేజర్ న్యూస్,, మండల కేంద్రంలో పర్టీలైజర్స్ యందు పాత స్టాక్ మందులు మసాలలు ఎక్కువ రేటుకు అమ్ముతున్నారని రైతులు గగ్గోలు పెడుతున్న విషయం తెలుసుకున్న పుల్కల్ మండల వ్యవసాయ అధికారిని చైతన్య మండల కేంద్రంలోని అన్ని పర్టీ లైజర్స్ యందు ముమ్మర తనిఖీలు నిర్వహించారు పాత స్టాక్ మసాలాలు కొత్త రేట్లకు అమ్మితే నేరుగా రైతులు తనకు గాని లేదా రైతు వేదికలో ఫిర్యాదు చేయవచ్చు అని ఆమె రైతులకు సూచించారు ఎవరైనా పత్తి మందులు తప్ప వేరే ఇతరత్రా మందులు గ్లైసిల్ గడ్డి మందు రౌండప్ ఏవో దృష్టికి తెలియకుండా అమ్మినచో వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు చదువు రాని రైతులను ఆసరాగా చేసుకుని అదే అదునుగా భావించి ఒక మందుకు బదులు ఇంకో మందు ఇచ్చినట్టు తన దృష్టికి వచ్చిన చర్యలు తప్పవని ఆమె తెలిపారు పర్టిలైజర్స్ యజమానులు గ్లైసిల్ మందులు బయట వేరే చోట దాచి పెట్టి రైతులకు వారికి అనుకూల మనసులకు చదువు రాని రైతులకు అవసరమైనప్పుడు ఇస్తున్నారని చాలామంది రైతులు తెలుపుతున్నారు ఇట్టి విషయంలో వ్యవసాయ అధికారులు ఫర్టిలైజర్ యజమానుల పై కఠిన చర్యలు తీసుకొని రైతులకు మేలు జరిగే విధంగా మందులను గిట్టు బాటు ధరలకు అమ్మే విధంగా చూడాలని వ్యవసాయాధికారులకు వేడుకుంటున్నారు.





# జోగిపేటలో విషాధఛ్చాయలు

## - పాముకాటుకు విద్యార్థిని నవ్య మృతి



అందోల్ మేజర్ న్యూస్ : జోగిపేటలోని కృష్ణవేణి పాఠశాలలో ఆరవ తరగతి చదువుతున్న పిట్ల నవ్య (10) ఆదివారం పాముకాటుకు గురై మరణించింది. పట్టణానికి చెందిన మాజీ మున్సిపల్ కౌన్సిలర్ పిట్ల లక్ష్మన్ సోదరుడైన శ్రీనివాస్‌కు కూతు–రు, కొడుకు ఉన్నారు. కూతురు నవ్యకు ఇంట్లోనే పాము కరవడంతో మద్యాహ్నం 3.30 గంటల ప్రాంతంలో జోగిపేటలోని ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో పరీక్షించిన వైద్యులు వెంటనే యాంటీ స్నేక్ వినమ్ ఇంజక్షన్ చేసారు. బాలిక పరిస్థితి విషమంగా ఉండడంతో ఆసుపత్రి వర్గాలు సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి రెఫర్ చేసారు. సంగారెడ్డి ఆసుపత్రికి చేరుకున్న పది నిమిషాల్లోనే బాలిక మృతి చెందినట్లు వైద్య సిబ్బంది తెలిపారు. బాలిక నవ్యకు నాగుపాము కాటు వేసినట్లుగా స్థానికులు చెబుతున్నారు. బాలిక మృతితో పట్టణంలోని ఇందిరానగర్, 3వ వార్డులో విషాధఛ్చాయలు అలుముకున్నాయి. ప్రతి రోజు తోటి పిల్లలతో సరదాగా ఆడుకునే చిన్నారి మృత్యువాతకు గురికావడాన్ని స్థానికులు జీర్ణించుకోలేకపోతున్నారు. కుటుంబ సభ్యులు, బంధువుల రోదనలు మిన్నంటాయి.

# వాకింగ్ గ్రౌండ్ సమస్యలు పరిష్కరిస్తా : ఎమ్మెల్సీ అంజి రెడ్డి



సంగారెడ్డి మేజర్ న్యూస్ : సంగారెడ్డి కలెక్టర్ కార్యాలయం వెనక ఉన్న వాకింగ్ గ్రౌండ్ సమస్యలను పరిష్కరించే చర్యలు తీసుకుంటానని పట్టభద్రుల ఎమ్మెల్సీ అంజిరెడ్డి హామీ ఇచ్చారు. ఆదివారం గ్రౌండ్ లో సందర్శనకు వచ్చిన ఆయనకు స్థానికులు ఓపెన్ జిమ్ పరికరాలు పాడయ్యాయని వివరించారు. అలాగే గ్రౌండ్ పక్కనే చెత్త వేస్తున్నారని చెప్పడంతో, ఎమ్మెల్సీ వెంటనే కమిషనర్‌కు ఫోన్ చేసి సమస్యను వివరించారు. చెత్త వేయకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

# రైతు వేదికలో పిఎం కిసాన్ పథకం 20వ విడత నిధుల విడుదల లైవ్ టెలికాస్ట్



కౌడిపల్లి మేజర్ న్యూస్ : కౌడిపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో శనివారం నాడు ప్రధాన్ మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి (పిఎం–కిసాన్) పథకం 20వ విడత నిధుల విడుదలకు సంబంధించిన లైవ్ టెలికాస్ట్ ను మండల వ్యవసాయ అధికారిణి స్వప్న, వ్యవసాయ విస్తరణ అధికారి సాహితీ ఆద్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ పథకం లక్షలాది రైతులకు ఆర్థిక బలాన్ని అందించడంలో ప్రధాన పాత్ర పోషిస్తోందనీ ఏఓ అన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ అసైన్డ్ భూమి అన్యాక్రాంతం అవుతున్నా
# పట్టించుకోని సంబంధిత అధికారులు

**●నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని ఆవేదం వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు ●ఎన్నిసార్లు అధికారులకు పిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదు ●ప్రభుత్వ భూమిని కాపాడాలంటూ వెల్మకన్న గ్రామస్తుల ధర్నా**

కౌడిపల్లి మేజర్ న్యూస్ : వెల్మకన్న గ్రామ రెవెన్యూ పరిధిలోని 447 సర్వే నంబర్ ప్రభుత్వ అసైన్డ్ భూమి అన్యాక్రాంతం అవుతున్నా సంబంధిత అధికారులు మాత్రం పట్టించకోవడం లేదని ఆదివారం వెల్మకన్నా గ్రామ ప్రజలు, యువకులు పార్టీలకతీతంగా నర్సాపూర్ మెదక్ 765%ణ %జాతీయ రహదారిలో పెద్ద ఎత్తున నిరసన ధర్నా చేయడం జరిగింది. వెల్మకన్న గ్రామ రెవెన్యూ పరిధిలోని 447 సర్వే నంబర్ భూమి అన్యాక్రాంతం అవుతుందని గతంలో రెవెన్యూ అధికారులకు, అటవీ శాఖ అధికారులకు, కలెక్టర్ మరియు ఆర్డిఓ కార్యాలయానికి, పోలీస్ సిబ్బంది కి ఎన్ని సార్లు లిఖిత పూర్వకంగా పిర్యాదు చేసినా పట్టించుకోకపోవడంతో విసుగు చెందామని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటీవలే హైదరాబాద్



నాంపల్లి లో గల ప్రధాన కమీషనరు భూపరిపాలన కార్యాలయము తెలంగాణ కార్యాలయంలో లోకేష్ కుమార్ అధికారికి పిర్యాదు చేసినట్లు వెల్మకన్న మాజీ సర్పంచ్ రాజేందర్ తెలిపారు. ప్రధాన కమీషనరు భూపరిపాలన కార్యాలయము నుండి స్థానిక ఎంఆర్ఓ కార్యాలయానికి సర్వే చేయమని ఆదేశాలు జారీచేయగా స్థలానికి సదరు వ్యక్తి రాకపోవడంతో సర్వే ఆగిపోయిందని అన్నారు. రెండవసారి సర్వే కు రావలసిందిగా సదరు వ్యక్తికి సమాచారం అందించారు. ఇదిలా ఉండగా అట్టి భూమిలో ఈ రోజు దున్ని వరి నాటు వేయడం చూసి అధికారులకు సమాచారం ఇచ్చినా పట్టించుకోలేకపోవడం దురదృష్ట కరమని అందుకే విసుగు చెందిన గ్రామ-



స్తులు పార్టీలకతీతంగా ఈరోజు ధర్నాకు చేయడం జరిగిందని వెల్మకన్న మాజీ సర్పంచ్ రాజేందర్ ఆవెడం వ్యక్తం చేశారు. కబ్జాకోరులకు మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి సహకారం ఉందని అందుకే అధికారులు పట్టించుకో వడంలేదని వెల్మకన్న మాజీ సర్పంచ్ రాజేందర్ ఆరోపించారు. స్థానిక పోలీసులు ధర్నాను విరమించమని వారించిన వినకపోవడంతో ఎస్ఐ రంజిత్ రెడ్డి చొరవతో నచ్చ చెప్పి సంఘటన స్థలంలో వరి నాటు వేస్తున్న పనులను ఆపడంతో ధర్నాను విరమించారు. తదనంతరం ఎస్ఐ కి ఈ విషయం గురించి లిఖిత పూర్వకంగా పిర్యాదు చేసి ప్రభుత్వ అసైన్డ్ భూమినీ కాపాడాలని వారికి ఏ రోజు అయితే అసైన్డ్ పట్టా పొందినారో ఆ రోజు ఎంత కాస్తులో ఉన్నారో గూగుల్ మ్యాప్ సర్వే, సాటిలైట్ ద్వారా గుర్తించి పొజిషన్ ఇస్తే అభ్యంతరం లేదని, అక్రమంగా అసైన్డ్ పట్టా పొంది రికార్డు ఉంది కదా అని ప్రభుత్వ భూములను అన్యాక్రాంతం చేస్తే ఊరుకునేది లేదని ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ వెల్మకన్న రాజేందర్, మాజీ ఉప సర్పంచ్ కాయిత లక్ష్మణ్, రవి సాగర్, రజని సాగర్, సతీష్ కుమారు, యువకులు మరియు గ్రామస్తులు హెచ్చరించారు. ప్రభుత్వ భూమి లో ఉన్న చెట్లను, మొక్కలను, రాళ్లను జెసిబి పెట్టి తొలగించిన విషయం రెవెన్యూ, పోలీస్, అటవీ అధికారులకు సమాచారం ఇచ్చిన చట్టపరంగా చర్యలు తీసుకోకపోవడం విడ్డూరమని ఇప్పటికైనా చట్టపరంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు.

## బోనాలు తెలంగాణ సంస్కృతికి ప్రతీక

### : పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

రామచంద్రపురం మేజర్ న్యూస్ :బోనాల పండుగ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక అని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. శ్రావణ మాసం పురస్కరించుకొని భారతి నగర్ డివిజన్ పరిధిలోని బొంబాయి కాలనీలో గల పోచమ్మ మరియు ఎల్లమ్మ బోనాల ఉత్సవాల కార్యక్రమానికి ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి కరుణాకటాక్షాలతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఐలేష్, నర్సింహ, రవీందర్ రెడ్డి, సామ్యూల్ వినయ్, తదితరులు పాల్గొన్నారు.





## నూతన సిమెంట్ షాప్ ప్రారంభోత్సవం

### : పాల్గొన్న మాజీ మల్కాజ్గిరి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు

మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి : మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గంలో నూతన సిమెంట్ షాపు ఓపెనింగ్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి మల్కాజిగిరి మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హనుమంతరావు . మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్పర్సన్ చిలుముల సువాసిని రెడ్డి . మెదక్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ . ప్రముఖ సంఘ సేవకులు కాంగ్రెస్ నాయకులు బండారి గంగాధర్ .దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి సిమెంట్ షాప్ ఓపెనింగ్ చేయడం జరిగింది అలాగే సత్యనారాయణ వ్రత తీర్థ ప్రసాదాలు స్వీకరించిడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు చిట్కుల మైపాల్ రెడ్డి కొడకంచి శ్రీనివాస్ గౌడ్ . మాజీ జెడ్పిటిసి జంగం వెంకటేష్ బండారి నగేష్ . బండారి ఎల్లమ్మ బండారి శ్రీనివాస్ గొల్లపల్లి పెద్ద



నరసన్న కాంగ్రెస్ నాయకులు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# నేషనల్ హైవే పక్కన చెత్త కుప్పలు
# - వర్షాకాలంలో రోగాల భయం



**( మొదటి పేజి తరువాయి )**అనుమతుల్లేని నిర్మాణాలు బూమ్ హెచ్ఎండీఏ నిబంధ నల గాలికి మల్కాపూర్ పట్టణ శివారులో ఇటీవల పెద్ద పెద్ద భవనాలు నిర్మాణ దశలో ఉన్నాయి. గ్రామపంచాయతీ నిబంధనల ప్రకారం "జి ప్లస్ టు" వరకు మాత్రమే అనుమతులు ఉన్నప్పటికీ, ఐదు అంతస్తుల భవనాలు నిర్మాణాలు శరవే యంగా కొనసాగు తున్నాయి. 400 చదరపు గజాలను మించి నిర్మాణా లైతే హెచ్ఎండీఏ అనుమతులు తప్పనిసరిగా అవసరం. కానీ ఇక్కడ నిబంధ నలన్నీ పక్కన పెట్టి, అధికారులు మూగవైఖరి అవలంబిస్తున్న పరిస్థితి ఉంది.



**ప్రజల ఆరోగ్యం – ప్రభుత్వ ఆదాయం** : అక్రమ నిర్మాణాల వల్ల ప్రభుత్వానికి ఆదాయం పోతుండగా, పారిశుద్ధ్యం లేక ప్రజల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహిం చాలి. ప్రజలు పలుమార్లు జిల్లా పంచాయతీ అధికారులకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసినప్పటికీ చర్యలేమి. స్థానిక నాయకుల ఒత్తిడి, ఉన్నత అధికారుల అండతో అనేక కట్టడాలు కొనసాగుతున్నాయి.

**ప్రజల డిమాండ్ – స్పెషల్ డ్రైవ్ చేపట్టి చర్యలు తీసుకోవాలి**

పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని వర్షాకాలం సీజన్లో సంబంధిత శాఖలు స్పెషల్ డ్రైవ్ చేపట్టి మల్కాపూర్ ప్రాంతంలో పారిశుధ్యం పట్ల శ్రద్ధ తీసుకోవాలని, అక్రమ నిర్మాణాలను వెంటనే ఆపేయాలని ప్రజలు కోరుతున్నారు. ప్రభుత్వం ఆదాయాన్ని కాపాడుతూ, ప్రజల ఆరోగ్యం కాపాడేలా కార్యాచరణ చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## నిశ్చితార్థ కార్యక్రమానికి హాజరైన

## మెదక్ మాజీ ఎమ్మెల్యే యం. పద్మదేవేందర్ రెడ్డి



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి : మెదక్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రాగి. అశోక్, తాజా మాజీ కౌన్సిలర్ రాగి వనజ కుమారుడు రాగి. సుమంత్ ప్రియాంక ల నిశ్చితార్థం హైదరాబాద్, కొంపల్లిలో చంద్రారెడ్డి గార్డెన్ లో ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమానికి మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం. పద్మదేవేందర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన జంటను ఆశీర్వదించారు. వీరితోపాటు మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, రామాయంపేట తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ పల్లె. జితేందర్ గౌడ్, మాజీ కౌన్సిలర్లు మామిళ్ళ. ఆంజనేయులు, భీమరి. కిషోర్, జయరాజ్, ఆరేళ్ల.గాయత్రి, నాయకులు లింగ రెడ్డి, జుబర్ అహ్మద్,ఫాజిల్, మెహన్ నాయక్, తదితరులు ఉన్నారు.

# ప్రజలు వ్యక్తిగత, శారీరక ,పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

✦ వైద్య ఆరోగ్యశాఖ యంత్రాంగం అప్రమత్తంగా ఉంది ✦ ఇప్పటివరకు జిల్లాలో మలేరియా కేసులు నమోదు కాలేదు, ✦ మెరుగైన వైద్యసేవలే లక్ష్యంగా ఆకస్మిక సందర్శనలు కలెక్టర్ ✦ సైకిల్ పై 20 కిలోమీటర్ల ప్రయాణించి ✦ రామాయంపేట ప్రభుత్వ వైద్యశాలను ఆకస్మిక సందర్శన కలెక్టర్ ✦ ఎలా వెళ్ళామనేది కాదు క్షేత్రస్థాయిలో ✦ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయా, లేదా అనేది లక్ష్యం ✦ విద్యా, వైద్యం పై ప్రత్యేక దృష్టి ఆకస్మిక సందర్శనలతో క్షేత్రస్థాయిలో ప్రగతి పాలనలో కలెక్టర్





రామాయంపేట మేజర్ న్యూస్ :ప్రజలు వ్యక్తిగత శారీరక పరిసరాల పరిశుభ్రతపై దృష్టి సారిస్తూ నీరు నిలవ లేకుండా చూసుకున్నట్లయితే వ్యాధులు దరి చేరకుండా మంచి ఆరోగ్యం మన సొంతమవుతుందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు

**ఆదివారం జిల్లా కలెక్టర్ దంపతులు** సైకిల్ పై 20 కిలోమీటర్లు ప్రయాణం చేసి రామాయణపేట ప్రభుత్వ ఆసుపత్రిని కలెక్టర్ అకస్మికంగా సందర్శించారు. రోగులకు అందిస్తున్న సేవలు, సిబ్బంది హాజరు పట్టిక ఓపి రిజిస్టర్, డెలివరీ రిజిస్టర్, పరిశీలించి వైద్య సిబ్బందికి తగు సూచనలు చేశారు. పేద ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రభుత్వం వైద్య శాఖను బలోపేతం చేస్తూ పటిష్ట కార్యచరణ ద్వారా ముందుకు పోతుందని దానికి అనుగుణంగా వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. సీజనల్ వ్యాధులను దృష్టిలో పెట్టుకొని వైద్య ఆరోగ్యశాఖ అప్రమత్తంగా ఉందని, జిల్లాలోని ఆరోగ్య కేంద్రాలను పటిష్ట పర్యవేక్షణకు కలెక్టర్ కార్యాలయంలో సీసీ కెమెరాల ద్వారా నిగా పెట్టమన్నారు, వైద్యాధికారులు సిబ్బంది అందరూ కూడా సెలవు రోజుల్లో కూడా అందుబాటులో ఉంటూ... వైద్య సిబ్బంది సమయపాలన, మెరుగైన వైద్య సేవలు అందించడంలో ఆదర్శంగా నిలుస్తారన్నారు. ఇంటి పరిసరాలలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని దోమలు వృద్ధి చెందకుండా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ఇప్పటివరకు మలేరియా కేసులు నమోదు కాలేదని, తక్కువ మొత్తంలో నమోదైన డెంగ్యూ , ప్రమాద సాయి కేసులు ఎక్కడ లేవన్నారు, ప్రజలను రక్షించే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రజలందరూ వ్యక్తిగత శారీరక పరిసరాల పరిశుభ్రతపై దృష్టి సారిస్తూ నీళ్లునిలువ లేకుండా చూసుకుంటున్నట్లయితే ప్రజలందరూ సురక్షితంగా ఆరోగ్యవంతంగా ఉండవచ్చు అన్నారు. రామాయంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో గైనకాలజిస్ట్ లేకపోవడం వల్ల తక్కువ మొత్తంలో ప్రసవాలు జరుగుతున్నాయని గుర్తించడం జరిగిందని తొందర్లోనే గైనకాలజిస్ట్ పోస్టును నింపి అధిక మొత్తంలో ప్రసవాలు జరిగే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు రామాయంపేట ప్రభుత్వ ఆసుపత్రి అన్ని రకాల మౌలిక మౌలిక వసతులతో నిష్ణాతులైన వైద్య నిపుణులు సిబ్బందితో రోగులకు మెరుగైన సేవలు అందుతున్నాయి అన్నారు ఇంకా మెరుగైన సేవలు అందించేందుకు రామాయంపేట ఆసుపత్రిలో వసతులపై ఆ దిశగా చర్యలు చేపడతామన్నారు ఈ కార్యక్రమంలో సంబంధిత వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రెసిడెన్షియల్ పాఠశాలలు పరిశుభ్రంగా ఉంచాలి...

● పరిశుభ్రం తోనే ఆరోగ్యం ● ప్రభుత్వం సూచించిన విధంగా మెనూ పాటించాలి ● వంటగది నిరంతరం శుభ్ర పరచాలి ● వేడిగా ఉన్న పదార్థాలనే విద్యార్థులకు వడ్డించాలి ● ఉపాధ్యాయులు ప్రతిరోజు విద్యార్థినులను గమనిస్తూ ఆరోగ్యపరిస్థితులను అడిగి తెలుసుకోవాలి ● నిర్వహణ అధికారులుకు, ఉపాధ్యాయులు కు సూచించిన కలెక్టర్






మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి : మహాత్మా జ్యోతిబా ఫూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల బాలుర సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాలను ఆకస్మిక తనిఖీ లలో కలెక్టర్ వెల్లడి ఆదివారం మెదక్ జిల్లా కేంద్రంలో కలెక్టర్ మహాత్మా జ్యోతిబా ఫూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల బాలుర సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాల ఆయన ఆకస్మికంగా తనిఖీ నిర్వహణ తీరును పర్యవేక్షించారు.విద్యార్థులతో మాట్లాడారు. మెనూ బోర్డ్ ను పరిశీలిస్తూ భోజనం ఎలావుంది? మెనూ ప్రకారంగా పెడుతున్నారా? అని విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులందరు పాఠశాలలో ఉండాలని, 100 శాతం హాజరు నమోదు ఉండాలన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో లక్ష్యాలను నిర్ధేశించుకొని విద్యాపరంగా ప్రభుత్వం అందిస్తున్న వసతులను సద్వినియోగ పరచుకొని ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు.

వంట శాలను సందర్శించి విద్యార్థుల కొరకు వండిన ఆహార పదార్థాలు పరిశీలించారు. స్టోర్ రూమ్ ను సందర్శించి నిల్వ చేసిన సరుకులను పరిశీలిస్తూ నాణ్యమైన సామగ్రిని తెప్పించుకోవాలన్నారు. తరగతి గదిలో విద్యార్థులకు పాఠాలు బోధించి సామర్థ్యాలను పరీక్షించి కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. చదువులో చక్కటి తెలివితేటలు,ఏదైనా సాధించగల సామర్థ్యం ఉన్న విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో ఉన్నారని వారి సామర్థ్యాలకు పదును పెట్టి ఉత్తమ విద్యా బోధన అందించినట్లయితే భావి భారత పౌరులుగా సమాజం గర్వించే విధంగా ముందుకు పోతారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సంబంధిత ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# మృతి చెందిన కుటుంబాలను పరామర్శించిన : ఎమ్మెల్యే చింతా ప్రభాకర్



కొండాపూర్ మేజర్ న్యూస్ : కొండాపూర్ మండలంలోని అనంతసాగర్ గ్రామలో బీ ర్ఎస్ సీనియర్ నాయకులు, గ్రామ మాజీ ఉప సర్పంచ్ రఘునాథ్ రెడ్డి తండ్రి అనారోగ్యంతో మరణించరు కుటుంబాన్ని సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ పరామర్శించారు . తేర్పోల్ గ్రామానికి చెందిన బోయినీ ప్రసాద్ అనే కార్యకర్త అకాల మరణం పట్ల వారి కుటుంబాన్ని పరామర్శించరు. వారి కుటుంబాలకు బీ ర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ధైర్యం చెప్పారు... ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకురావాలని తను అండగా ఉంటానని భరోసా కల్పించారు.ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ వెంట మండల పార్టీ అధ్యక్షులు మ్యాకం విఠల్, జనరల్ సెక్రటరీ గోవర్ధన్ రెడ్డి, నాయకులు ఇంద్రారెడ్డి, వహీద్, కిరణ్, జాలిల్, రాములు, భూపాల్ గౌడ్, అజీమ్,కుమార్, శ్రీశైలం అజీమ్, నర్సింలు, సంగమేశ్వర్,...... తేర్పోల్ మాజీ ఎంపీటీసీ మోహన్ గౌడ్, మాజీ ఆత్మ కమిటీ డైరెక్టర్ శేఖర్, కిష్ట రెడ్డి, హరిదాస్ పూర్ మాజీ సర్పంచ్ మమ్మద్ షఫీ, నారాయణ, ఏ ప్రభు, ఎర్ర నందు, రహీం, బి ఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# పంట దశను బట్టి యూరియా వాడాలి

## -మండల వ్యవసాయ అధికారి నరేష్



సిద్దిపేట రూరల్, మేజర్ న్యూస్:రైతులు పండించే పంట దశను బట్టి యూరియాను వాడాలని మండల వ్యవసాయ అధికారి నరేష్ సూచించారు. ఆదివారం మండల పరిధిలోని ఇర్కోడ్, బుస్సాపూర్, వెంకటాపూర్, తోర్నాల గ్రామాల రైతులకు ఆగ్రోస్ రైతు సేవ కేంద్రం ద్వారా రైతుల ఆధార్ కార్డు తో ఆన్లైన్ చేసి యూరియా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంటలలో యూరియా వాడకం అధికమైతే పంటలలో పురుగులు, తెగులు ఉధృతి పెరుగుతుంది కాబట్టి రైతులు పంటలకు అవసరం మేరకే యూరియా వాడాలని సూచించారు. మొక్కజొన్న,పత్తి, వరి పంటలు ప్రస్తుతం సాగు చేస్తున్నటువంటి రైతులు నానో యూరియాను పిచికారి చేయడం వల్ల కలిగే లాభాల గురించి రైతులకు తెలపడం జరిగిందన్నారు. రూరల్ మండల గ్రామాలలో రెండు రోజులలో 50 టన్నుల యూరియా రైతులకు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఏదైనా పంటలో సమస్య వస్తే వ్యవసాయ శాఖ అధికారుల సూచన మేరకు క్రిమికీటక మందులు వాడాలన్నారు. అనంతరం రాఘవపూర్ డిసిఎంఎస్ కేంద్రం ద్వారా రైతులకు యూరియా పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు.

# మండలంలో మెజార్టీ స్థానాలు బి జే పి కే

మండల పరిధిలో మారేపల్లి గ్రామంలో మండల అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో మహా సంపార్క్ అభియాన్ కార్యక్రమం నిర్వహించరు ఈ కార్యక్రమానికి సుధాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజార్టీ సర్పంచ్ లు గెలుపించుకుంటామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా నెరవేర్చలేదు అన్నారు, వృద్దులకు వితంతులకు పెంచతమన్నా పెన్షన్ పెంచలేదు,రైతు రుణ మాఫి పూర్తి స్థాయిలో జరుగులేదు, గ్రామల్లో సర్పంచ్ లు లేక గ్రామాలు అభివృద్ధి లేదు. చాలా గ్రామాల్లో ఎన్నో సమస్యలు ఉన్నాయి . వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ బలపరిచిన అభ్యర్థులు గెలిపించలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి శివ, కృష్ణ గౌడ్, యువ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నరేన్ దేశ్ పాండే,జిల్లా కౌన్సిల్ సభ్యులు రాజేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు



ఆంజనేయులు,బుచ్చయ్య,భూపాల్ గౌడ్,ప్రశాంత్,మల్ల రెడ్డి, ప్రశాంత్ మల్లేశం,మధు గౌడ్,నరేష్,శంకర్,రాకేష్,భాను తదితరులు పాల్గొన్నారు.

# బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ భూపాల్ రెడ్డి

రామచంద్రపురం మేజర్ న్యూస్ : పటాన్చెరు నియోజకవర్గం భారతి నగర్ డివిజన్ పరిధిలోని బొంబాయి కాలనీలో శ్రావణ మాసం సందర్భంగా ఘనంగా నిర్వహించిన పోచమ్మ మరియు ఎల్లమ్మ బోనాల ఉత్సవాలలో శాసన సభ మాజీ ప్రోటెం చైర్మన్ భూపాల్ రెడ్డి పటాన్చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి గారు, భారతి నగర్ డివిజన్ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి , రామచంద్రపురం మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య , పటాన్చెరు మాజీ జడ్పీటీసీ శ్రీకాంత్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా



ఆలయ కమిటీ సభ్యులు నరసింహ, విజయ్ గౌడ్, సతీష్, సామ్యూల్, వినయ్ కుమార్, శ్రీకాంత్, నరేష్ తదితరులు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఉత్సవాలకు స్థానికులు పెద్దఎత్తున హాజరై భక్తిశ్రద్ధలతో దేవతలకు బోనాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ సీనియర్





నాయకులు జగన్నాథ రెడ్డి,విష్ణు వర్ధన్ రెడ్డి,మహేందర్ రెడ్డి,వెంకట్ రెడ్డి,మహేష్,జానీ మరియు బి.ఆర్.ఎస్ మహిళా సర్కిల్ ప్రెసిడెంట్ రాణి యాదవ్ ,శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఎం పోరాటాలు

**- గంగారం గ్రామంలో పట్టాలిచ్చిన స్థలాల్లో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలి**
**- ఇండ్ల నిర్మాణానికి అనుమతులు ఇవ్వకుండా ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్న - పంచాయతీ కార్యదర్శి పై చర్యలు తీసుకోవాలి - ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి : సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేల మానిక్ డిమాండ్ - గంగారం గ్రామంలో సిపిఎం పర్యటన**

కొండాపూర్ మేజర్ న్యూస్ : ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం సిపిఎం ఆధ్వర్యంలో పోరాటాలు తీవ్రతరం చేస్తామని, ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సిపిఎం జిల్లా కార్య వర్గ సభ్యులు అతిమేల మానిక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు..

కొండాపూర్ మండలం గంగారం గ్రామంలో సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక సమస్యలపై పర్యటించారు..

ఈ కార్యక్రమానికి అతిమేల మానిక్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ గంగారం గ్రామంలో సర్వేనెంబర్ 1, 5, 243లో పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చి పట్టాలిచ్చారని అన్నారు.. కానీ ఇండ్లు కట్టుకోవడానికి పర్మిషన్ అడుగుతే ఇవ్వకుండా పంచాయతీ కార్యదర్శి ఇబ్బందులకు గురిచేస్తుందని అన్నారు.. లేవుట్ వేసి పట్టాలిచ్చి పొజిషన్ చూపెట్టినా. అధికారుల వైఖరితో పేదలు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు పట్టాలు ఇచ్చిన వారందరికీ వెంటనే ఇండ్ల నిర్మాణం కోసం ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి పేదలను ఆదుకోవాలని అన్నారు.. గ్రామంలో నిరుపేదలైన వారికి నిలువు నీడలేని శిథిలవస్తులో ఉన్న ఇండ్లను చూసైనా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయలేదని అన్నారు.. వారికి వెంటనే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.. ఉపాధి హామీ కూలీలకు బిల్లులు రాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు ప్రభుత్వం ఎన్ని పథకాలు పెట్టిన పేదల దరిచేరట్లేదని అన్నారు ప్రజా పాలనలో దరఖాస్తులు పెట్టుకున్న 200 యూనిట్ల లోపు వారికి సైతం కరెంటు బిల్లు మాఫీ కావడం లేదని, 500 రూపాయలు గ్యాస్ సబ్సిడీ అందడం లేదని అన్నారు మహిళలకు 2500 రూపాయలు ఇస్తామని వృద్ధులకు వితంతు రూ. 4000 వికలాంగుల 6000 పెన్షన్లు పెంచుతామని చెప్పిన అమలుకు నోచుకోలేదని అన్నారు. ప్రజా పాలన సందర్భంగా దరఖాస్తులు పెట్టుకొని వారు చాలామంది ఉన్నారని వారు పెట్టుకునేందుకు ఆప్షన్ ఇవ్వాలని అన్నారు. కరెంటు స్తంభాలు పడిపోయే ప్రమాద పరిస్థితిలో ఉన్నాయని వాటిని వెంటనే మార్చాలని డిమాండ్ చేశారు.. మురికి కాలువలు





సిసి రోడ్లు నిర్మాణం చేపట్టాలని అన్నారు.. ప్రజల ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం వెంటనే చేయాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో పోరాటాలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.. ఈ కార్యక్రమంలో సిపిఎం కొండాపూర్ మండల కార్యదర్శి కే రాజయ్య మండల కమిటీ సభ్యులు బాబురావు ప్రవీణ్ గ్రామ సిపిఎం నాయకులు అనిల్ సొలోమోన్ కృష్ణ యువాన్ అర్జున్ గంగమ్మ ఆంజనేయులు ఏసమ్మ సురేష్ బాలమణి ప్రశాంత్ సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం

**ఆత్మ కమిటీ చైర్మన్. మండల పార్టీ అధ్యక్షులు ప్రభు**



కొండాపూర్ మేజర్ న్యూస్ : టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ తూర్పు జయప్రకాశ్ రెడ్డి నియోజకవర్గ కార్యకర్తలతో విస్తృతస్థాయి సమావేశం రేపు అనగా 04.08.2025 నాడు ఉదయం 11 గంటలకు, మల్కాపూర్ వెంకటేశ్వర గార్డెన్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేశారు. మండలంలోని అన్ని గ్రామాల నాయకులు కార్యకర్తలు తప్పనిసరిగా హాజరు కావాలని తెలిపారు.

## కాళికామాత అమ్మవారిని దర్శనం చేసుకున్న

**- సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాటా సుధారాణి**



నర్సాపూర్ వెల్దుర్తిసూర్యా మెజర్ న్యూస్ : నెల్లూరుతి మండల పరిధిలోని మన్నే వారి జలాల్పూర్ గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ కాళికా మాత అమ్మవారిని ఆదివారం నాడు సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధారాణి కాళికామాత అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు ఈ కార్యక్రమంలో దోమడుగు మాజీ తాజా ఎంపీటీసీ గోవర్ధన్ గౌడ్ ఆలయ కమిటీ సభ్యులు చుట్టుపక్కల గ్రామస్తులు పాల్గొన్నారు.

# గోవా మద్యం పట్టివేత



మునిపల్లి సూర్య మేజర్ న్యూస్ : గోవా నుండి వచ్చే వాహనాలను మునిపల్లి మండలం కంకోల్ టోల్ ప్లాజా వద్ద శనివారం నాడు ఎక్సైజ్, ఇన్ఫోసిమెంట్ అధికారులు వాహనాల తనిఖీ చేపట్టి వివిధ బ్రాండ్ లకి సంబంధించిన 5.250 లిటర్స్ సుంకం చెల్లించని మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు స్వాధీనం చేసుకున్న గోవా మధ్యాహ్నం సంగారెడ్డి ఎక్సైజ్ స్టేషన్ కు తరలించినట్లు ఎక్సైజ్ అధికారులు తెలిపారు. ఈ దాడులలో టీంసీఐ శంకర్, ఎస్సైలు హనుమంతు, అనుదీప్, దిలీప్, సిబ్బంది ఈసి అంజి రెడ్డి, అరుణజ్యోతి తదితరులు ఉన్నారు.

# వెంచర్లో పనిచేస్తున్న కూలీలకు భద్రత కరువు?

**చేయించుకుంటున్న ద ఆమ్లెట్ వెంచర్**
**కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలి**
**కూలీలకు ఈఎస్ఐ,పిఎఫ్, ఐడి కార్డుల సదుపాయం కల్పించాలి**
**నిర్లక్ష్యం వహించిన ద ఆమ్లెట్ వెంచర్ యజమాన్యం పై చర్యలు తీసుకోవాలి**
**సిపిఎం పార్టీ కొండాపూర్ మండల కార్యదర్శి కె. రాజయ్య**



**కొండాపూర్ మేజర్ న్యూస్**

మండల పరిధిలోని మునిదేవుని పల్లి గ్రామ ద ఆమ్లెట్ వెంచర్లో గల పేద కూలీలు కూలి పనిచేస్తేనే పొట్ట గడిచేటటువంటి కూలీలను వెంచర్ పనులకు తీసుకొని వెంచర్లో పనిచేయించుకొని కూలీలకు ప్రమాదవశాత్తు ఏదైనా జరగరానిది సంభవించినట్లయితే వారికి ఎలాంటి సౌకర్యాలు లేకుండా ఈ ఎస్ ఐ, పి ఎఫ్ లేకుండా కూలీలతో పనులు చేయించుకుంటున్నారు. దాదాపు కూలీల వద్ద నుంచి ఆధార్ కార్డులు తీసుకొని మూడు నెలలైనా కనీసం నేటి వరకు కూలీల ఐడెంటి కార్డు ఇవ్వని పరిస్థితి నెలకొంది. కూలీలపై వెంచర్ యజమాన్యం చెలాయించి ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు కూలీలు పని చేయాల్సి ఉండగా ఆధారంగా 30 నిమిషాల నుండి గంట వరకు పని చేయించుకుంటున్నారు. వారితో పని చేయించుకొని ఒక్కో రోజు ఒక్కో రకంగా సమయపాలన లేకుండా కూలీలను వెంచర్ల నుండి పంపుతున్న పరిస్థితి నెలకొంది. వారికి కనీస వేతనాలు ఇవ్వకుండా పేద కూలీలను చూసి వెట్టిచాకిరి చేయించుకొని పేదకూలీల బతుకులతో చెలగాడాలాడుతున్న ద ఆమ్లెట్ వెంచర్ యజమానులపై కూలీలను పనిచేయిస్తున్న కాంట్రాక్టర్ పై జిల్లా లేబర్ ఆఫీసర్లు తగు చర్యలు తీసుకోవాలని సిపిఎం పార్టీ కొండాపూర్ మండల కార్యదర్శి కె. రాజయ్య ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు.

# ద్వితీయ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల చంద్రశేకర్ రెడ్డి

**నారాయణఖేడ్ మేజర్ న్యూస్**

నారాయణాఖేడ్ మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ పట్లోళ్ల కిష్టారెడ్డి వ్యక్తిగత సహాయకుడు(డ్రైవర్) బాణాపురం భాగ్యయ్య గారి ద్వితీయ వర్ధంతి కార్యక్రమంలో ఆదివారం పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల చంద్రశేకర్ రెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట మాజీ ఎంపిటిసి పండరి రెడ్డి బి.రాజు మాజీ సర్పంచ్ పరశురాం విట్టల్ రెడ్డి, మనూర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకాష్ రావు పవన్ నాయక్, ఎస్సీ సెల్ నాయకులు స్వామి దాస్ తదితరులు పాల్గొన్నారు



# నిరుపేదలకు అండగా సానిక్షా ఫౌండేషన్ సేవలు

**మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి**



చిన్నశంకరంపేట మండలం గజగట్లపల్లికి చెందిన ముంద్రాతి లక్ష్మి పెరాల్సిస్ వ్యాధితో బాధపడుతుంది. ఒకరి సహాయం లేనిదే నడవలేని పరిస్థితిలో ఉన్నది. విషయం తెలుసుకున్న సానిక్షా ఫౌండేషన్ చైర్మన్ డా.శివ, వీ కెన్ మేక్ ఏ చేంజ్ టీం అధ్యక్షుడు భార్గవ్ ఆర్యన్ సహకారంతో ఆదివారం వీల్ చేరుని అందించారు. భవిష్యత్తులో అన్ని విధాల ఆదుకుంటామని వారికి భరోసాని కల్పించారు కార్యక్రమంలో ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు అశోక్ నాయక్, పృథ్వీరాజ్, సురేష్ గౌడ్, నర్సింలు, సిద్దు, సత్యం, సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

# తల్లి కొట్టిందని, తండ్రి కొడుకులు వట్టిపల్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు.

**వట్టిపల్లి ,సూర్య మేజర్ న్యూస్.**



వట్పల్లి మండలంలోని మరివెల్లి గ్రామంలో, ఒక కుటుంబంలో వింత ఘటన చోటు చేసుకున్నది. దాసు అనురాధ ఇద్దరు దంపతులు. వారికి ఇద్దరు ఆడపిల్లలు ఒక మగ పిల్లగాడు సంతానము. ఆడపిల్లలు హాస్టల్లో చదువుకుంటున్నారు.మగ పిల్లవాడు రాజు మరి వెల్లి జిల్లా పరిషత్ ఉన్న పాఠశాలలో 10వ తరగతి చదువుకుంటున్నాడు. శనివారం సాయంత్రం ఏడు గంటలకు తల్లి అనురాధ కొడుకుకు చిన్న పని చెప్పింది. కొడుకు పని చేయడానికి నిరాకరించాడు .తల్లి తీవ్ర కోపంతో బండరాయితో కొడుకు తలపై మోదడంతో తలకు తీవ్ర గాయమై రక్తంలో బట్టలన్నీ తడిసిపోయినవి. మేకలు మేపడానికి వెళ్లిన తండ్రి దాసు వచ్చి , జోగిపేట ప్రభుత్వ దావకానకు తీసుకువెళ్లినాడు. దీనికి అంత కారణం తల్లి అనురాధ ప్రవర్తన. కన్నాన్పల్లికి చెందిన ఒక వ్యక్తితో అక్రమ సంబంధం అని, తండ్రి కొడుకులు ఆదివారం వట్టిపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసి చేసినారు. తల్లి మాకు ఆస్తి దక్కనియదని, భూమి అమ్మిన పైసలు మొత్తం ఖర్చు చేసిందని, మాకు ఆమెతో ప్రాణా హాని ఉన్నదని ,తీవ్ర మనస్థాపానికి గురి అయి తండ్రి కొడుకులు వాపోయారు. ఇలాంటి సంఘటనకు సమాజం నవ్వాలా బాధపడాలో. తండ్రి కొడుకులు ఇచ్చిన ఫిర్యాదుతో, వట్టిపల్లి పోలీస్ స్టేషన్ పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

# వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభించిన శ్యాం రావు



**రామచంద్రపురం మేజర్ న్యూస్**

సంగారెడ్డి జిల్లా తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలో ఉస్మాన్ నగర్ లోని బి మ్యాక్ సైబర్ కాలనీలో వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభించిన సంగారెడ్డి జిల్లా డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ పర్స శ్యామ్ రావు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు మనిషికి ఉల్లాసాని ఉత్సాహాన్ని మనిషి ఆరోగ్యంగా ఉండడానికి తోర్పడతాయని వారు అన్నారు. ఈ క్రీడ కార్యక్రమాలు రెండు రోజులు జరుగుతాయని ఈ క్రీడలలో గెలుపొందిన వారికి 15 ఆగస్టు రోజు విజేతలకు బహుమతులు అందజేయడం జరుగుతుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రెసిడెంట్ శివ నారాయణ, జనరల్ సెక్రెటరీ ప్రసాద్,కాలనీ డైరెక్టర్స్ రవీంద్ర, ఏడుకొండలు, కాలనీవాసులు ,యువకులు తదితరులు పాల్గొన్నారు.



